నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

శనివారం 4 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 4, 2023
KARIMNAGAR
పేజీలు : 16
PAGES


## అన్ని స్థానాలూ బీఆర్ఎస్‌వే

- తెలంగాణ మరింత బాగుపడాలంటే మళ్లీ కేసీఆరే సీఎం కావాలి
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారమే
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్

.. 16లో



మానకొండూర్: మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, సుడా చైర్మన్ జీవీఆర్



# బీడీ కార్మికులందరికీ పింఛన్

..వివరాలు 2లో

కోరుట్ల: ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన అశేష జనవాహిని, అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, నమస్కరిస్తున్న కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్



- వచ్చే మార్చి నుంచే ₹3016 ఇస్తాం..
- ఆ తర్వాత ఐదు వేలకు పెంచుతాం
- దేశంలో బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే
- దుబ్బాకలో బీడీ, చేనేత కార్మికుల ఇండ్లలోనే ఉండి చదువుకున్నా
- మీ కష్టాలు కన్నీళ్లు చూసినా
- అందుకే అడుగకున్నా పథకాలు తెచ్చా
- నేతన్నల సంక్షేమంపై మరింత దృష్టి
- పుట్టిన గడ్డకు సేవచేసేందుకు వచ్చిన డాక్టర్ సంజయ్‌ని ఆశీర్వదించండి
- కోరుట్ల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

'బీడీ, చేనేత కార్మికుల కష్టాలు, కన్నీళ్లు తెలుసు. నేను విద్యార్థిగా ఉన్న టైంలో చేనేత, బీడీ కార్మికుల ఇంట్లో కిరాయికి ఉండి చదువుకున్న. వాళ్ల బాధలు కండ్లారా చూసిన. అందుకే ఎవరూ అడగకున్నా నాకు నేనే బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చిన. ఇప్పుడు ప్రతి నెలా ₹2016 ఇస్తున్న. దేశంలో బీడీ కార్మికులు ఉన్న 19 రాష్ట్రాల్లో పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే. అయితే వస్తున్న విజ్ఞప్తుల మేరకు ప్రావిడెంట్ ఫండ్‌తో సంబంధం లేకుండా బీడీ కార్మికులందరికీ జీవనభృతి ఇస్తం. వచ్చే మార్చి నుంచి ₹3016 అందిస్తం. ఆ తర్వాత ₹5వేలకు పెంచుతం' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. శుక్రవారం కోరుట్లలో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరై, ప్రసంగించారు. నేతన్న సంక్షేమంపైనా మరింత దృష్టి పెడతామని, మరింత బడ్జెట్‌ను కేటాయించుకొని సిరిసిల్ల మాదిరి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పుట్టిన గడ్డకు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చిన కల్వకుంట్ల సంజయ్‌ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

**- జగిత్యాల, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ)**

## 'పురమల్ల' బైండోవర్‌పై కాంగ్రెస్‌లో చర్చ



- కేసులు ఉన్న వ్యక్తికి టికెట్ ఇస్తారా?
- అధిష్ఠానానికి పలువురు నాయకుల ఫిర్యాదు
- ఇప్పటికే పార్టీ అభాసు పాలవుతుందన్న ఆందోళన
- శ్రీనివాస్‌ను వ్యతిరేకిస్తున్న పార్టీ శ్రేణులు

.. 3లో

కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న బొమ్మకల్ సర్పంచ్ పురమల్ల శ్రీనివాస్ బైండోవర్ కేసులపై ఆ పార్టీలో ప్రస్తుతం తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. దాదాపు 24 కేసుల్లో నిందితుడిగా ఉన్న వ్యక్తికి పార్టీ టికెట్ కేటాయించి పరువు తీయవద్దని పలువురు కాంగ్రెస్ నాయకులు అధిష్టానానికి మరోసారి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. శ్రీనివాస్ నేర చరిత్రను ఇప్పటికే ఆ పార్టీ నాయకులు ఆధారాలతో సహా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. పార్టీలో ముందు నుంచీ పని చేస్తున్న ఆ పార్టీ శ్రేణులు ఆయన రాకను వ్యతిరేకిస్తుండగా.. తాజాగా, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ఎదుట పోలీసులు పురమల్లను బైండోవర్ చేయడం మరోసారి కాంగ్రెస్‌లో చర్చకు దారి తీసింది.

**- కరీంనగర్, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ)**

## కాంగ్రెస్, బీజేపీని నమ్మితే అధోగతే..

..16, లోపలిపేజీల్లో

- ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించి పార్టీలను నమ్మొద్దు • పైసలిస్తేనే కాంగ్రెస్ టిక్కెట్.. • ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఎప్పుడైనా గ్రామానికి వచ్చాడా? • మంత్రి, బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి గంగుల కమలాకర్ • నియోజకవర్గంలో విస్తృత ప్రచారం



కరీంనగర్: బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగులకు బొట్టు పెడుతున్న మహిళ

ఎన్నికల సమయంలో వచ్చే కాంగ్రెస్, బీజేపీని నమ్మొద్దని, నమ్మితే రాష్ట్రం అధోగతి పాలవుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి, కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కరీంనగర్ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఉదయం కొత్తపల్లి మండలంలోని నాగులమల్యాల, కొండాపూర్, ఐలోనిపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని వైశ్యభవన్‌లో పట్టణ వ్యాపార, వర్తక సంఘం, ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం ఆధ్వర్యాల్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. సాయంత్రం నగరంలోని 14, 15, 16 డివిజన్లల్లో ఇంటింటి ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల ప్రసంగించారు.

**- కార్పొరేషన్/ కొత్తపల్లి, నవంబర్ 3**

## రైతురాజ్యం కావాలా.. రాబందుల రాజ్యం కావాలా?

.. 16లో

- ప్రజలరా మీరే ఆలోచించాలి • కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కటిక చీకట్లే
- బీఆర్ఎస్ సర్కారుతోనే అభివృద్ధి • కారు గుర్తుపై ఓటు వేయాలి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్